దేశ విదేశాల పిల్లలందరు వచ్చినందుకు మరియు తాజా అయినందుకు కూడా శుభాకాంక్షలు. కానీ సదా తాజాగా ఉండాలి, కేవలం 6 నెలల వరకే కాదు. తాజా అయ్యేటందుకు రండి, ఎందుకంటే బాబా ఖజానాపై పిల్లలకు సదా అధికారం ఉంటుంది. బాబా మరియు ఖజానాలు సదా మీ తోడుగా ఉన్నాయి మరియు ఉంటాయి కూడా. కానీ ధ్యాస పెట్టవలసిన విషయం ఏదైతే చెప్పానో దానిలో స్వయాన్ని ఉదాహరణగా తయారుచేసుకుని పరీక్షలో ఎక్కువ మార్కులు పొందాలి. ఇతరులను చూడకూడదు, స్వయాన్ని ఉదాహరణగా తయారుచేసుకోవాలి. దీనిలో ఎవరు చేస్తే వారే అర్జునులు అంటే నెంబర్‌వన్. మరలాసారి బాప్‌దాదా వచ్చినప్పుడు ఫరిస్తాల కర్మ, ఫరిస్తాల మాట, ఫరిస్తాల కర్మను ధారణ చేసేవారిగా ప్రతి ఒక్కరు కనిపించాలి. సంఘటనలో ఇటువంటి పరివర్తన కనిపించాలి. ఈ ఫరిస్తాల మాటలు, కర్మ ఎంత అలౌకికంగా ఉన్నాయో! అని ప్రతి ఒక్కరు అనుభవం చేసుకోవాలి. ఈ పరివర్తనా సమారోహాన్ని బాప్‌దాదా చూడాలనుకుంటున్నారు. రోజంతటిలో మాట్లాడే మాటలను ప్రతి ఒక్కరు రికార్డ్ చేసుకుంటే మీకు బాగా తెలుస్తుంది. పరిశీలించుకుంటే తెలుస్తుంది ఎంత వ్యర్ధంగా వెళ్తున్నాయో! మనస్సులో రికార్డ్ చేసుకుని పరిశీలించుకోండి, స్థూలంగా కాదు. సాధారణ మాటలు కూడా వ్యర్ధంలో జమ అవుతాయి. 4 మాటలకు బదులు 24 మాటలు మాట్లాడితే 20 మాటలు దేనిలో జమ అవుతాయి? శక్తిని జమ చేసుకోండి. అప్పుడు మీ రెండు మాటలు ఆశీర్వాదాల వలె, ఒక గంట ఉపన్యాసం చెప్పినంత పని చేస్తాయి. మంచిది.

**నలువైపుల ఉన్న బలిహారం అయిపోయే ఆత్మిక దీపపు పురుగులకు, బాబా సమానంగా అవ్వాలనే దృఢ సంకల్పంతో ముందుకి వెళ్ళే విశేషాత్మలందరికీ, సదా ఎగిరేకళతో ఏ రకమైన మార్గమధ్య దృశ్యాన్ని అయినా దాటే డబల్ లైట్ అయిన పిల్లలకు, ఆత్మిక దీపం అయిన బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## సఫలతకు అయస్కాంతం - కలవటం మరియు మలుచుకోవటం......11-8-88

**తన యొక్క సేవాధారి, స్నేహి పిల్లలకు స్నేహానికి బదులు ఇచ్చేటందుకు బాప్‌దాదా పిల్లల సభలోకి వచ్చి చెప్పిన మహావాక్యాలు :-**

అందరి స్నేహం, స్నేహసాగరంలో కలిసిపోయింది. ఇదేవిధంగా సదా స్నేహంలో లీనమై ఇతరులకు కూడా సదా స్నేహాన్ని అనుభూతి చేయిస్తూ ఉండండి. బాప్‌దాదా పిల్లలందరి ఆలోచనల కలయిక యొక్క సమ్మేళనం చూసి హర్షిస్తున్నారు. ఎగురుతూ వచ్చేవారికి ఎగిరేకళ యొక్క వరదానం సదా స్వతహాగానే ప్రాప్తిస్తుంది. వచ్చిన పిల్లలందరి ఉత్సాహ,ఉల్లాసాలను చూసి బాప్‌దాదా పిల్లలందరిపై స్నేహపుష్పాల వర్షాన్ని కురిపిస్తున్నారు. సంకల్పాల కలయిక మరియు బాబా సమాన సంస్కారాల కలయిక - ఈ కలయికయే బాబా యొక్క కలయిక. బాబా సమానంగా అవ్వటం అంటే ఇదే. సంకల్పాలు మరియు సంస్కారాలు కలవటమే నిర్మాణంగా అయ్యి నిమిత్తంగా అవ్వటం. సమీపంగా వస్తున్నారు మరియు వచ్చేస్తారు. సేవా సఫలత యొక్క గుర్తులు చూసి సంతోషిస్తున్నారు.

Created by Universal Document Converter

స్నేహ కలయికలోకి వచ్చారు సదా స్నేహి అయ్యి స్నేహం యొక్క అల విశ్వంలో వ్యాపింపచేయటానికి. కానీ ప్రతి విషయంలో ఇంటి నుండే ఉద్ధరణ ప్రారంభించాలి. మొదట స్వయం; మీ యొక్క అన్నింటికంటే ప్రియమైన ఇల్లు ఇదే అంటే మొదట స్వయంతో తర్వాత బ్రాహ్మణపరివారంతో తర్వాత విశ్వంతో. ప్రతి సంకల్పంలో స్నేహం, నిస్వార్ధమైన, సత్యమైన స్నేహం, మనస్పూర్వకమైన స్నేహం, ప్రతి సంకల్పంలో సహానుభూతి, ప్రతి సంకల్పంలో దయాహృదయం, దాత స్థితి యొక్క సంస్కారం స్వతహాగా సంస్కారంగా అయిపోవాలి – ఇదే స్నేహ కలయిక, సంకల్ప కలయిక, అభిప్రాయాల కలయిక, సంస్కారాల కలయిక. సర్వుల సహయోగం యొక్క కార్యానికి ముందు సదా సర్వశ్రేష్ఠ బ్రాహ్మణాత్మల సహయోగం విశ్వాన్ని సహయోగిగా సహజంగా మరియు స్వతహాగా తయారుచేసేస్తుంది. అందువలన సఫలత సమీపంగా వస్తుంది. కలవటం మరియు మలచుకోవటం – ఇవే సఫలతకు అయస్కాంతం. ఈ అయస్కాంతానికి సర్వాత్మలు చాలా సహజంగా ఆకర్షితం అయ్యి రావల్సిందే.

మీటింగ్‌కి వచ్చిన పిల్లలకు కూడా బాప్‌దాదా స్నేహం యొక్క శుభాకాంక్షలు ఇస్తున్నారు. సమీపంగా ఉన్నారు మరియు సదా సమీపంగా ఉంటారు. కేవలం బాబాకే కాదు కానీ పరస్పరం కూడా సమీపంగా ఉండే దృశ్యాన్ని బాప్‌దాదాకి చూపించారు. విశ్వానికి చూపించే ముందు బాప్‌దాదా చూశారు. ఇక ముందు వచ్చే పిల్లలందరు మీ కర్మను చూసి ఏ కర్మ చేయాలి, ఎలా ఉండాలి అనేది సహజంగా అర్ధం చేసుకుంటారు. మీ కర్మయే కర్మ చేసే పద్ధతి.

ప్లాన్స్ అందరు బాగా తయారుచేసారు. ఎలా అయితే ఈ కార్యం ప్రారంభమవుతుందో; వర్గీకరణ సేవ చేయండి అని బాప్‌దాదా విశేషంగా సైగ చేశారు కనుక ఈ మహాకార్యంలో ఏ వర్గం మిగిలిపోకూడదు అనే లక్ష్యం పెట్టుకోండి. సమయానుసారం ఎక్కువగా చేయలేకపోయినా కానీ ఉదాహరణ తప్పక తయారవ్వాలనే ప్రయత్నం లేదా లక్ష్యం తప్పకుండా పెట్టుకోండి, తర్వాత వచ్చిన వారు ఈ కార్యాన్ని ఇంకా ముందుకి తీసుకువెళ్తారు కనుక సమయానుసారం చేస్తూ ఉండాలి. కానీ సమాప్తిని సమీపంగా తీసుకువచ్చేటందుకు సర్వుల సహయోగం కావాలి. కానీ ఇంత మొత్తం ప్రపంచంలోని ఆత్మలందరినీ ఒకే సమయంలో సంపర్కంలోకి తీసుకురాలేరు. అందువలన మీరు నిశ్చయంతో చెప్పవచ్చు – మేము సర్వాత్మలను అంటే సర్వ వర్గాల వారిని సహయోగిగా చేసాము, ఈ లక్ష్యంతో సర్వులకు చేయాలనేది పూర్తి అవుతుంది. వీరు ఏమి చేస్తున్నారో మాకు తెలియనే తెలియదు అని ఏ వర్గం వారు అనకూడదు. బీజం వేయండి. ఇక వృద్ధి అనేది సమయం ఎలా లభిస్తే అలా చేయండి. ఎలా చేయాలి? ఎంత చేయాలి? అని భారంగా అవ్వకూడదు. ఎంత జరగాలంటే అంత జరిగి తీరుతుంది. ఎంత చేసారో అంతగా సఫలతకు సమీపంగా వచ్చినట్లే. ఉదాహరణ తయారుచేయగలరు కదా?

భారతీయ ప్రభుత్వం వారిని సమీపంగా తీసుకురావాలనే శ్రేష్ఠ సంకల్పం పెట్టుకున్నారు. ఆ సమయం సర్వుల బుద్ధిని సమీపంగా తీసుకువస్తుంది. అందువలన బ్రాహ్మణాత్మలందరు ఈ విశేష కార్యార్ధం ప్రారంభం నుండి అంతిమం వరకు సఫలత లభించవలసిందే అనే శుద్ధ సంకల్పం కలిగి, మరియు బాబా సమానంగా తరంగాలతో వాయుమండలాన్ని తయారు చేయటం ద్వారా విజయం నిశ్చితం అనే దృఢతతో ముందుకి వెళ్ళండి. స్థూలంగా ఏదైనా పెద్ద బరువు మోయాలంటే ఏమి చేస్తారు? అందరి కలిసి సాయం పడతారు. ఒకరికొకరు ధైర్యోల్లాసాలను పెంచుకునే

Created by Universal Document Converter

మాటలు మాట్లాడతారు అదేవిధంగా ఏదైనా పెద్ద కార్యం లేదా శక్తిశాలి కార్యం చేయవలసి వస్తే మొదట ఎవరు నిమిత్తం అయినా కానీ సదా ఆ విశేష కార్యానికి సర్వుల స్నేహం మరియు సహయోగం, శక్తి యొక్క ఉత్సాహ ఉల్లాసాల యొక్క తరంగాలు కుంభకర్ణుల నిద్రను మేల్కొల్పుతాయి. ఈ కార్యంలో ఈ ధ్యాస తప్పక పెట్టుకోవాలి. విశేషంగా స్వయం మరియు బ్రాహ్మణులు మరియు విశ్వంలోని ఆత్మలందరి సహయోగం తీసుకోవటమే సఫలతకు ఆధారం. దీనిలో కొంచెం తేడా వచ్చినా సఫలతలో తేడా వస్తుంది. పిల్లలందరి ధైర్యం యొక్క మాట విని ఆ సమయంలోనే బాప్‌దాదా హర్షిస్తున్నారు మరియు విశేషంగా సంఘటన యొక్క స్నేహం కారణంగా పిల్లలకు బదులు ఇవ్వడానికి వచ్చాను. చాలా మంచిగా ఉన్నారు మరియు బాగా మంచిగా అనేకసార్లు తయారయ్యారు మరియు తయారయ్యేవారే. అందువలన డబల్ విదేశి పిల్లలు దూరం నుండే ఎవరెడీ అయ్యి ఎగరడానికి నిమిత్తమైన విశేష పిల్లలను బాప్‌దాదా తన హృదయహారంలో తనలో లీనం చేసుకుంటున్నారు.

కుమారీలు కన్నయ్యకి (శ్రీ కృష్ణుడు) చెందిన వారు. మీరు కేవలం ఒక విషయం గుర్తు ఉంచుకోవాలి - అన్నింటిలో ఒకటి అంటే ఏకీమతం, ఏకీరసం మరియు ఒకే బాబా. భారతదేశం యొక్క పిల్లలకు కూడా బాప్‌దాదా మనస్సుతో శుభాకాంక్షలు ఇస్తున్నారు. ఎటువంటి లక్ష్యం పెట్టుకున్నారో అటువంటి లక్షణాలను ప్రత్యక్షంలోకి తీసుకురావాలి. అర్థమైందా?

Created by Universal Document Converter